# సీఎం సభలో జర్నలిస్టుకు గాయాలు


గాయపడిన జర్నలిస్టు శ్రీనాథ్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కర్నూలు నగరంలో గురువారం బహిరంగ సభలో జర్నలిస్టుకు గాయాలయ్యాయి. సీఎం జగన్ సభను కవరేజ్ చేయడానికి సూర్య మేజర్‌న్యూస్ ప్రతినిధి శ్రీనాథ్‌రెడ్డి వెళ్లారు. అయితే సీఎం కాన్వాయ్ ఒక్కసారిగా జనంలోకి రావడంతో పోలీసులు జనాలను పక్కకు తప్పించారు. దీంతో తోపులాట జరగడంతో శ్రీనాథ్‌రెడ్డి కుడికాలు ఎముక దెబ్బతినింది. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి కాలుకు కట్టు కట్టారు. 15రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 10 మే 2024 | పేజీలు 8



ఎంపీ అభ్యర్థిగా బి.వై.రామయ్యను గెలిపించాలని కోరుతున్న జగన్

## చంద్రబాబు మైనార్టీ జీవితాలతో
# ఆడుకుంటున్నారు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**
నూరు ఆరైనా.. ఆరు నూరైనా మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ ఉండి తీర్సాలిందేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మైనార్టీల జీవితాలో ఆడుకుంటున్నారని విమర్శించారు. కూటమి అభ్యర్థులకు కర్నూలు ప్రజలు మరోసారి బుద్ధి చెప్పాలన్నారు. గురువారం కర్నూలు నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో మిగతా 2లో


జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలతో హాజరైన ప్రజలు

- నూరు ఆరైనా..ఆరు నూరైనా మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ ఉండాల్సిందే
- కూటమి అభ్యర్థులకు కర్నూలు ప్రజలు మరోసారి బుద్ధి చెప్పండి
- జూనియర్ ఎన్టీఆర్,ప్రభాస్ ఫ్లెక్సీలతో సీఎం సభలో పాల్గొన్న జనాలు
- ఉర్దూను రెండో అధికార భాషగా ప్రకటించాం..
- తోపులాటతో ఇబ్బందిపడ్డ ప్రజలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి


బహిరంగ సభలో మాట్లాడుతున్న వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

## గెలుపు దిశగా
# 'కోట్ల' పరుగు ?


అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి (ఫైల్‌ఫోటో)

- బుగ్గన పై అసమ్మతి కోట్లకు సమ్మతిగా మారిందా?
- నెల రోజుల వ్యవధిలో నియోజకవర్గం పై పట్టు
- అలకమానిన ధర్మ'వరం'
- అండగా నిలుస్తోన్న కె.ఇ.ప్రభాకర్
- బాధ్యతలు పంచుకొని పని చేస్తున్న కుటుంబం

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :**
డోన్ నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి గెలుపు దిశగా పరుగులు తీస్తున్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సుదీర్ఘ కాలం తర్వాత నెల రోజుల క్రితం డోన్ నియోజకవర్గంలో ఆయన కాలు పెట్టారు.అప్పటి నుండి కాలికి బలపం కట్టుకుని ప్రతి ఊరూ తిరిగారు. అప్పటి వరకు అక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌కు ఎదురే లేదన్నది ఎవరి కదిలించినా మిగతా 2లో

## పోలింగ్‌కు
# అంతా సిద్ధం

- వంద శాతం వెబ్ కాస్టింగ్
- జిల్లాలో 2,204 పోలింగ్ కేంద్రాలు
- ప్రశాంతంగా ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- పోలింగ్ కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు అనుమతించరు
- ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపులు, అవసరమైన మందులు
- 100 మంది కూర్చునేందుకు వీలుగా కుర్చీల ఏర్పాటు
- వృద్ధులు,దివ్యాంగుల కోసం వీల్‌చైర్లు
- కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్.సృజన

7లో


కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్.సృజన (ఫైల్‌ఫోటో)

## అల్లర్లు జరగకుండా రీపోలింగ్ లేకుండా చర్యలు


ఎస్పీ కృష్ణకాంత్ (ఫైల్‌ఫోటో)

- ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం
- అతిసమస్యాత్మక ,సమస్యాత్మక కేంద్రాల పరిధిలో ఇప్పటికే ఫ్లాగ్ మార్చ్‌లు
- 2,186 కేసులు.. 5,574 మంది బైండోవర్
- ఎస్పీ కృష్ణకాంత్

7లో

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :**
సాధారణ ఎన్నికల్లో కీలకమైన ఓటింగ్ రోజున ఎలాంటి అల్లర్లు జరగకుండా చూడడం.. రీపోలింగ్ జరపాల్సిన అవసరం లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. మిగతా 2లో

# స్థానికేతరుడు సతీష్

- కోడుమూరులో వైకాపా విజయానికి ఇది అడ్డంకి అవుతుందా?
- ఫ్యాన్ రివర్స్ తిరుగుతోందంటున్న రాజకీయ విశ్లేషకులు
- ముక్కు ముఖం తెలియని వారిని తెచ్చి రుద్దుతున్నారంటూ తెదేపా ప్రచారం
- కోడుమూరు నియోజకవర్గ పరిస్థితి పై ప్రత్యేక కథనం

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :**
కోడుమూరు నియోజకవర్గంలో ఫ్యాన్ రివర్స్‌లో తిరుగుతోన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. నియోజకవర్గ ప్రజలకు ముక్కు ముఖం తెలియని వ్యక్తికి టికెట్ ఇచ్చిన వైకాపా అందుకు తగిన మూల్యాన్ని అందుకోబోతోందని రాజకీయ మిగతా 2లో


ఆదిమూలపు సతీష్ (ఫైల్‌ఫోటో)

సూర్య



# చంద్రబాబు మైనార్టీ జీవితాలతో ఆడుకుంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ మీ వైఎస్సార్ బిడ్డగా మాట ఇస్తున్నానని, ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఉండాల్సిందే..కొనసాగించాల్సిందేనన్నారు. నేను అడిగినట్లుగా చంద్రబాబునాయుడు ప్రధానిమోడీ వద్ద మైనార్టీ రిజేర్వషన్లు చేయవద్దని అడిగే దమ్ము, ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. మైనార్టీ రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించిన చంద్రబాబునాయుడు ఎన్డీయే కూటమిలో ఎందుకు కొసాగుతున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. స్వార్థ రాజకీయాల కోసం మైనార్టీల జీవితాలతో చంద్రబాబునాయుడు చెలగాటం ఆడటం సబబు కాదన్నారు. ఎన్ఆర్సీ, సీఏఏ లాంటి ఏదైనా సరే అమలు చేసినప్పటికీ మైనార్టీలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఉర్దూ భాషను అధికార భాషగా ప్రకటించామన్నారు. మీ బిడ్డగా మళ్లీ అధికారంలోకి వచ్చి ఏయే నెల ఏయే పథకాలు ఇస్తామో ముందుగానే క్యాలెండర్ను ప్రకటిస్తామన్నారు. జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న కాటసాని రాంభూపాల్రెడ్డిని పాణ్యం నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మరోవైపు ఐఏఎస్ ఆఫీసర్గా పనిచేసి రాజకీయాల్లో వచ్చిన ఎఎండి.ఇంతియాజ్ను కర్నూలు ఎమ్మెల్యే గెలిపిస్తే ప్రజలకు సేవకుడిగా పనిచేస్తారన్న నమ్మకం ఉందన్నారు. మీరు గెలిపిస్తారన్న ఆత్మవిశ్వాసం తనకు ఉందన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన టీడీపీ నాయకులు ఇప్పుడు ఏం మొహం పెట్టుకొని రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ఎలాంటి ఆలోచన చేయకుండా హామీలు గుప్పిస్తున్నారన్నారు. ఆ హామీలను ఎంత ఖర్చు అవుతుందన్న ఆలోచన కూడా ఆయనకు లేదన్నారు. వైసీపీ చేస్తున్న అభివృద్ధిపై టీడీపీ నాయకులు బురదచల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. స్కిల్డెవలప్మెంట్ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన చంద్రబాబు యువతకు ఏమీ ఉపాధి కల్పిస్తారని ప్రశ్నించారు. అంతుకుముందు కర్నూలు అసెంబ్లీ ఇంతియాజ్ మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి గెలుపొంది కర్నూలు కొండారెడ్డిబురుజుపై వైసీపీ జెండాను ఎగురవేస్తామన్నారు. అనంతరం కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ఖాన్ మాట్లాడుతూ ముస్లింల 4శాతం రిజర్వేషన్ను ఖచ్చితంగా కాపాడుతామని, ఎన్ఆర్సీ, సీఏఏ చట్టాలను వ్యతిరేకిస్తామన్నారు. కర్నూలు ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య కొనసాగుతున్నాయన్నారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి మాట్లాడుతూ తాను కబ్జాలు చేస్తున్నట్లు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటనలు చేయడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, స్థానిక కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జూనియర్ ఎన్టీఆర్, ప్రభాకర్ ఫ్లెక్సీలతో సీఎం పాల్గొన్న జనాలు :** వై.ఎస్.జగన్ సభలో ప్రజలు సినీనటులు జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్ ఫ్లెక్సీలతో హాజరయ్యారు. జై ఎన్టీఆర్, జై ప్రభాస్ అంటూ నినాదాలు చేస్తూ బహిరంగ సభలో నినాదాలు చేశారు. తమ అభిమాన నటులకు జై చెబుతూనే జై జగన్.. జైజై జగన్ నినాదాలతో హోరెత్తించారు.

**సీఎం జగన్ పర్యటన సాగిందిలా :** కర్నూలు నగరంలో సీఎం వైఎస్ జగన్ సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 10.40గంటలకు రావాల్సిన జగన్ ఉదయం 11.10గంటలకు వచ్చారు. అప్పటికే జనం పెద్ద ఎత్తున గుమ్మికూడారు. ప్రత్యేక విమానంలో తాడేపల్లి నుంచి ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్కు చేరుకున్నారు. అక్కడ పలువురు నేతలు సీఎం జగన్కు ఘనస్వాగతం పలికారు. పలువురు నేతలతో సీఎం ముచ్చటించారు. హెలిప్యాడ్ నుంచి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా ఔట్డోర్ స్టేడియం వైపుగా వైఎస్సార్ సర్కిల్కు చేరుకున్నారు. అక్కడ బహిరంగ సభలో ప్రజల మధ్యలో మాట్లాడారు. దాదాపు అరగంటకుపైగా ప్రసగించారు. తిరిగి కాన్వాయ్లో హెలిప్యాడ్కు చేరుకొని ఓర్వకల్లు విమానశ్రయానికి బయలుదేరి వెళ్లారు. ఇదిలా ఉండగా సీఎం జగన్ కాన్వాయ్లో కొంత తోపులాట సాగింది. ఈ తోపులాటలో నలుగురు మహిళలకు, ఇద్దరు చిన్నారులు ఇబ్బంది పడ్డారు.

# గెలుపు దిశగా 'కోట్ల' పరుగు?

(మొదటి పేజీ తరువాయి)

వినిపించిన మాట. ఇప్పుడు ఆ మాటలో తేడా వస్తోందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. వయసురీత్యా మళ్లీ ఎన్నికల్లో కోట్ల జయసూర్య పోటీ చేసే అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో ఆయనను ఎలాగైనా గెలిపించుకోవాలని ఆయన కుటుంబం మొత్తం రంగంలోకి దిగింది. డోన్లో కోట్ల కాలు పెట్టేంత వరకు నియోజకవర్గ ఇంఛార్జ్గా ఉన్న తనను కాదని మరొకరికి టికెట్ ఇవ్వడంపై అలకబూనిని ధర్మవరం సుబ్బారెడ్డిని అధినేత చంద్రబాబు బుజ్జగించడంతో కోట్లకు బలం పెరిగింది. అలాగే ఈ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో అలిగి పార్టీ మారేందుకు ప్రయత్నించిన కెఇ ప్రభాకర్ను కూడా అధిష్టానం బుజ్జగించింది. దీంతో వారం రోజులుగా ఆయన డోన్లో ప్రచారం ప్రారంభించారు. ఈ రెండూ కోట్ల సూర్యప్రకాశ్రెడ్డికి అదనపు బలాన్ని చేకూర్చాయనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదన్నది రాజకీయ నిపుణులు చెబుతున్న మాట..

సుదీర్ఘ రాజకీయ జీవితంలో సింహభాగం కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన కోట్ల జయసూర్యప్రకాశ్రెడ్డి ఒక్కసారి మాత్రమే ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేశారు. ఇప్పుడు డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ (వైకాపా)ను ఎలాగైనా ఓడించాలని నిర్ణయించుకున్న తెలుగుదేశం పార్టీ అందుకు ధీటైన అభ్యర్థిగా కోట్ల జయసూర్య ప్రకాశ్రెడ్డిని ఎంచుకుంది. పదేళ్ల క్రితం వరకు ఇక్కడ కోట్ల కుటుంబంతో పాటు తెదేపాలో కీలకమైన కెఇ కుటుంబానికి కూడా డోన్ నియోజకవర్గంపై పట్టుంది. రెండు కుటుంబాలు కూడా తెదేపాలో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గనను ఓడించేందుకు ఈ బలం సరిపోతుందని పార్టీ అధిష్టానం వేసిన అంచనా పని చేస్తోందని రాజకీయవర్గాలు అంటున్నాయి. పోలింగ్కు కేవలం మూడు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో బుగ్గన వర్గంలో కొంతఅలజడి కనిపిస్తోందనిడోన్ నియోజకవర్గంలో వినిపిస్తున్న మాట. డోన్ నియోజకవర్గంలో కీలకమైన నేతలంతా ఇప్పుడు కోట్ల వర్గంలో కనిపిస్తున్నారు. డోన్లో అడుగు పెట్టిన వెంటనే పదేళ్ల క్రితం వరకు తనతో ఉన్న వారందరినీ తిరిగి తనవైపు రప్పించుకోవడంలో కోట్ల చూపించిన చొరవ సానుకూలంగా మారినట్లు తెలుస్తోంది.

**కుటుంబమే 'కోట్ల' బలం :** డోన్ అసెంబ్లీ టికెట్ను తెదేపా అధిష్టానం అధికారికంగా కోట్ల జయ సూర్యప్రకాశ్రెడ్డికి కేటాయిస్తూ నిర్ణయించిన మరుక్షణం నుండే ఆయన కుటుంబం మొత్తం రంగంలోకి దిగింది. సూర్యప్రకాశ్రెడ్డి సతీమణి, డోన్ మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ బుగ్గన వైపున్న తన వర్గం మొత్తాన్ని తిరిగి తమ వైపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఆయన కుమారుడు కోట్ల రాఘవేంద్రరెడ్డి, సోదరుడు కోట్ల గిరిధర్రెడ్డి అన్ని వ్యవహారాలను చక్కబెడుతున్నారు. ఇక కుమార్తెలు నివేదిత ప్రచారంలో దూసుకుపోతే, చిత్ర ఎప్పటికప్పుడు బుగ్గన నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి వెనుక ఉన్న లోపాలను గుర్తించడం వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చతురత ప్రదర్శించారు. అంతే కాకుండా చంద్రబాబు ప్రభుత్వ హయాంలో డోన్లో జరిగిన అభివృద్ధి, జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా తీసుకున్న నిర్ణయాల కారణంగా పాలిష్ బండలకు ప్రపంచంలోనే పేరున్న డోన్లో మూతబడ్డ స్లాబ్ పాలిషింగ్ యూనిట్ల వ్యవహారాన్ని జనంలో తీసుకెళ్లడంలో కోట్ల కుటుంబం విజయం సాధించిందనే చెప్పాలి. డోన్ లో కోట్ల జయసూర్యప్రకాశ్రెడ్డి బలం పుంజుకోవడం వెనుక ఆయన కుటుంబంలోని ప్రతి ఒక్కరి పాత్ర ఉందనడంలో అతిశయోక్తి లేదు. ఇలాంటి పరిస్థితిలో కోట్ల జయసూర్య గెలుపు వైపు పరుగులు తీస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నా ఓటరు మదిలో ఏముందన్నది జూన్ 4వ తేదీన వెల్లడవుతుంది.

# స్థానికేతరుడు సతీష్

(మొదటి పేజీ తరువాయి)

వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు రాష్ట్ర మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన ఆదిమూలపు సురేష్ సోదరుడైన ఆదిమూలపు సతీష్కు వైకాపా టికెట్ ఇచ్చింది. ఆయన స్థానికేతరుడని వైకాపా ప్రతిసారీ ఒక స్థానికేతరుడిని నియోజకవర్గం నుండి పోటీ చేయిస్తోందని తెదేపా ఆరోపిస్తోంది. వైద్యునిగా కర్నూలులో ఉంటున్న ఆదిమూలపు సతీష్ స్వస్థలం మాత్రం ప్రకాశం జిల్లా మార్కాపురం. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లోనూ ఇది స్పష్టంగా ఉంది. ఆదిమూలపు సతీష్ కోడుమూరులో స్థానికేతరుడేనని అది నిరూపించింది. హఠాత్తుగా ఆయనను కోడుమూరు రిజర్వుడు నియోజకవర్గం నుండి బరిలోకి దించింది వైకాపా అధిష్టానం. గత ఎన్నికల్లో ఇక్కడి నుండి గెలిచిన డాక్టర్ సుధాకర్కు, నియోజకవర్గ ఇంఛార్జ్గా ఉన్న కోట్ల హరిచక్రపాణిరెడ్డికి మధ్య వైరం ముదిరిపోవడంతో సుధాకర్ స్థానంలో ఆదిమూలపు సతీష్కు టికెట్ దక్కింది. నందికొట్కూరు ఎస్సీ నియోజకవర్గంలో వైకాపా నుండి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని రెడ్డి సామాజిక వర్గానికి నియోజకవర్గ ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించిన వైకాపా కోడుమూరు రిజర్వుడు నియోజకవర్గంలోనూ అలా వ్యవహరించింది. ఇక్కడ కోట్ల హర్షవర్ధన్ రెడ్డిని సుధాకర్కు పక్కలో బల్లెంలా ఉంచింది. ఫలితంగా ఇద్దరి మధ్య దూరం పెరిగింది. ఇప్పుడు కొత్తగా మరొక వ్యక్తిని పక్క నియోజకవర్గం నుండి తె చ్చి పెట్టిన వైకాపా అధిష్టానం ఆయన గెలుపు బాధ్యతను కోట్ల హర్షవర్ధన్రెడ్డిపై పెట్టింది. ఇది ఎప్పుడైనా ఇద్దరి మధ్య రాజకీయ వైరాన్ని పుట్టించకపోదన్నది రాజకీయ విశ్లేషకుల మాటగా వినిపిస్తోంది.

ఆదిమూలపు సతీష్ స్థానికేతరుడని, గెలిస్తే గతంలో సుధాకర్లాగే ఎప్పుడూ కర్నూలులో ఉంటారని, ప్రతి చిన్న పనికి అక్కడి దాకా వెళ్లాల్సి వస్తుందని తెలుగుదేశం పార్టీ ప్రచారం చేస్తోంది. ఇది ప్రజల్లోకి బాగా చేరినట్లు కనిపిస్తోంది. స్థానికేతరుడనే ఒక మాట ఆదిమూలపు సతీష్కు పెద్ద ఇబ్బంది పెడుతోందన్నది అక్షర సత్యం. ఇదిలా ఉంటే కోట్ల జయసూర్యప్రకాశ్రెడ్డి వర్గం తెదేపా విజయం కోసం గట్టిగా పని చేయాలని నిశ్చయించుకుంది. ఈ నియోజకవర్గంలో కోట్ల కుటుంబం రెండుగా చీలిపోయినట్లు కనిపిస్తున్నా కోట్ల జయసూర్యప్రకాశ్రెడ్డికి ఇప్పటికీ చెప్పుకోతగ్గ బలం ఉంది. ఇది ఆదిమూలపు సతీష్ విజయావకాశాలను దెబ్బతీస్తుందని రాజకీ య విశ్లేషకులు భావిస్తున్నారు. స్థానికేతరుడన్న అపవాదు నుండి బయట పడేందుకు ఆదిమూ లపు సతీష్ ఎంత మాత్రం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదని కోడుమూరు నియోజక వర్గ నేతలు చెబుతున్న మాట. మరి ఆయనను కోడుమూరు ప్రజలు ఆదరిస్తారా? చూడాలి.

## చేసిన మంచిని, అభివృద్ధిని చూసి ఓటు వేయండి

**ఆళ్లగడ్డ పట్టణంలో రోడ్ షో విజయవంతం**

**రోడ్ షోలో పాల్గొన్న మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, భూమా కిషోర్ రెడ్డి, ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, గంగుల భరత్ రెడ్డి, డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి**




రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో తాను చేసిన మంచిని చూసి ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించాలని శాసనసభ్యులు, ఆళ్లగడ్డ వైకాపా అభ్యర్థి గంగుల నాని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలో గంగుల నాని రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ముఖ్య నాయకులు మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి,విజయ మిల్క్డైరీచైర్మన్ఎస్వి జగన్మో హన్రెడ్డి, తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి, గంగుల భరత్ రెడ్డి, గంగుల సుదర్శన్రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు శీలం సురేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగులనాని మాట్లాడుతూ ఒకప్పుడు ఆళ్లగడ్డ భయం గుప్పెట్లో ఉండేదన్నారు. వ్యాపారస్తులువ్యాపారం చేసుకోవాలంటేనే భయపడేవారన్నారు. తమ హయాంలో భయం గుప్పెటను తొలగించుకుని ఆళ్లగడ్డ ప్రశాంతంగా ఉందన్నారు. పట్టణంలో 2019లో తాను ఎమ్మెల్యే అయ్యాక మున్సిపాలిటీ పరిధిలో 265 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు, 24 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. 111 కోట్లతో తాగునీటి సురక్ష పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. అలాగే 50 పడకల ఆసుపత్రి, పట్టణంలో డిగ్రీ కళా శాల ఏర్పాటు, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేశామన్నారు. పెన్షనర్లకు రెండు సెంట్లస్థలం ఇచ్చామన్నారు.అహోబిలం ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించే కార్యక్రమం చేయడంజరిగిందన్నారు.చేసిన మంచి పనులు చూసి మరొకసారి తనను ఆశీర్వదించాలన్నారు. తాలూకా బిజెపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మంచి పనులు చేసే వారికి ఓటు వేయాలన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడేవారిని, గుండాయిజాన్ని ప్రోత్సహించే వారికి ఓటు వేయవద్దన్నారు. విజయ డైరీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడు తూ ఈ ఎన్నికల్లో ధర్మ యుద్ధం జరుగుతున్నదని.. ధర్మాన్ని గెలిపించాలన్నారు. డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి అఖిలప్రియ అరాచకాలను వివరించారు. ఆమెను గెలిపిస్తే పూలన్ దేవిలా మన మీదనే పెత్తనం చేలాయిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా వైకాపా చివరగా నిర్వహించిన రోడ్ షో విజయవంతమైంది. ఈ రోడ్ షోలో కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, వైకాపా నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రమేష్ గౌడ్, గంగుల విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వం వచ్చాక నెలకి 4000వేలు పింఛన్

**అవుకుమేజర్,న్యూస్:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో మనోరమ రెడ్డి, బీసీ క్షీరారెడ్డి పాల్గొన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయడం ద్వార తెలుగుదేశం పార్టీని బలపర్చి అఖండ విజయాన్ని చేకూర్చాలని వారు కోరారు. వారు గురువారం అవుకు మండలంలోని శివవరం గ్రామంలో ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ ద్వార పలు సంక్షేమ పథకాల కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించుకుందని ప్రజలందరూ దీనిని గుర్తించి తెలుగుదేశానికి మద్దతుగా నిలవాలని కోరారు. వృద్ధాప్య ఫించన్ 4వేలకు పెంచడం జరిగిందని అలాగే శ్రీశక్తి పథకం ద్వార మహిళలకు ఆర్థికపరంగాను అన్ని రంగాల్లోనూ చేయూతనివ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని మాఫియాలను తరిమికొట్టడం జరుగుతుందని అన్నారు. కొలిమిగుండ్ల మండలం రామ్కో సిమెంట్ ఫ్యాక్టరీ భూములు కోల్పోయిన రైతాంగానికి తగు న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామి ఇచ్చారు. టీడీపీ, జనసేన, బిజేపి నాయకులు , కార్యకర్తలు, ప్రజలు బీసీ అభిమానులు పాల్గొన్నారు.



క్షీరారెడ్డి, మనోరమకు గ్రామస్థులు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

# వైసీపీని వీడి టీడీపీలోకి చేరిన హెబ్బటం నాయకులు

**హొళగుంద, మేజర్‌న్యూస్‌:** టీడీపీ ఆలూరు అభ్యర్థి వీరభద్రగౌడ సమీక్షంలో హొళగుంద మండలం హెబ్బటం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గురవారం టీడీపీలోకి చేరారు. గ్రామ నాయకుడు సిహెచ్.విష్ణువర్దన్‌రె డ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన తలకాయల ఈరన్న,కురువ పూజారి లక్ష్మయ్య,రామలింగరెడ్డి,ఆరకంటి లక్ష్మయ్య,గోర్రెల గంగన్నలతో పాటు గ్రామంలో దాదపు 150 కుటుంభాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీపై అభిమానంతో పార్టీలో చేరినట్లు వారు చెప్పారు. ఈ కార్యాక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు,హెబ్బటం వీరసేనారెడ్డి,అయ్యాళప్ప,గుబ్బల్లి లక్ష్మయ్య,పక్కిరప్ప నాయకులు,కార్యాకర్తలు పాల్గొన్నారు.

Format C-1

## Declaration about criminal cases

( As per the Judgment dated 25th September 2018, of the Hon'ble Supreme Court in WP (CIVIL) 536 OF 2011( Public Interest Foundation & ors.V..Union of India & Anr.)

Name and address of Candidate :**Kondamadugula Brahmananda Reddy, S/o K.Appi Reddy**, resident of D.No. 1-72A, Pandurangapuram village, Nandyal Mandal and District, Andhra Pradesh State, Pin code: 518502

Name of Political party : **INDEPENDENT**
(independent candidates should write " Independent" here)

Name of Election : **House of the people**

Name of Constituency : **17, Nandyal Parliament Constituency**

I, **Kondamadugula Brahmananda Reddy** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information, the following details about my criminal antecedents :

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Judicial First Class Magistrate, Koilakuntla | Crime No.44/ 2021C.C.No. 159/2021 | Trail | Sections 498( A) 323, 506, 509 of IPC and 3 & 4 of D.P.Act |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl | Name of Court and Date(s) of Order (s) | Description of Offence(s) and Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | Nil | Nil | Nil |

**Sd/ Kondamadugula Brahmanada Reddy**
**Contesting Candidate**
**17-Nandyal Parliamentary Constituency**

# మోటార్ సైకిళ్ళు సీజ్

## నలుగురు వ్యక్తులు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**కోడుమూరు మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కర్నూల్ జిల్లా ఎస్.పి కృష్ణకాంత్ మరియు ఎస్.ఈ.బి అడిషనల్ ఎస్.పి నాగరాజు గారి ఆదేశాల మేరకు, కర్నూల్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్ గారి సూచనల మేరకు గురువారం కృష్ణగిరి మండలంలోని సంగాల గ్రామము దగ్గర సిఐ రామాంజనేయులు,సిబ్బందితో దాడులు జరిపారు. ఈ దాడులలో కృష్ణగిరి మండలం, రేగులపాడు గ్రామ నివాసి, కత్తి రామకృష్ణ, చిట్యాల గ్రామ నివాసి మాధవ కృష్ణ, దేవనకొండ మండలం, చెల్లెలు చెలిమేల గ్రామనికి చెందిన బోయ శేఖర్, కరువ రామాంజనేయులు అనే నలుగురు వ్యక్తులు ప్యాషన్ ప్రో %ూ్రా 21 ూా=% 4095, హెూండా షైన్ %ూ్రా 21 దీఖ% 5221 అనే మోటార్ సైకిళ్ళు మీద (11) కార్టూన్ బాక్సులు (1056) టెట్రా ప్యాకెట్లు కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యము తరలిస్తుండగా పట్టకున్నారు. మద్యంతోపాటు రెండు మోటార్ సైకిళ్ళను సీజ్ చేసి,నల్గురిపై కేసు నమోదు చేయడం జరిగింది. నలుగుర్ని అరెస్టు చేసి, డోన్ మేజిస్ట్రేట్ గారి ముందు హాజరుపరచగా వారి ఆదేశాలమేరకు రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ దాడులలో సి.ఐ రామాంజనేయులు, ఎస్. ఐ అలీబేగ్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ హనుమంతు, కానిస్టేబుళ్లు అన్సార్ బాషా, శంకర్ నాయక్, విరూపాక్షి రెడ్డి, వెంకటేష్ నాయక్, ఆఫ్రోజ్ బాషా పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసపు హామీలు నమ్మొద్దు

**ప్రజల మేలుకోరే వాడే నిజమైన నాయకుడు**
**సంక్షేమం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే సాధ్యం**
**మీకు మంచి చేసిన ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టండి**
**ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** చంద్రబాబు మోసపూరిత హామీలను ఏమాత్రం నమ్మవద్దని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బైరాపురం,నన్నూరు గ్రామంలో వర్షంలోనూ ప్రచారం హెూరు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని అన్నారు. కేవలం పచ్చ మీడియా ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంలోనే సిసిరోడ్లు బ్రిడ్జి నిర్మించడం జరిగిందని పిల్లలు రోడ్డు దాటేటప్పుడు ఇబ్బంది పడకుండా ఫ్లైఓవర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఊరు బయట బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామంలో సచివాలయాలు ఆర్బికేలు హెల్త్ సెంటర్లు నిర్మించి ఇంటి వద్దకే పరిపాలన అందిస్తున్నామని అత్యధికంగా ఇంటి పట్టాలు మంజూరు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. 2014 అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా మోసం చేశారని, మళ్లీ ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాలు అంటూ మరోసారి మోసం చేయడానికి సిద్ధమవుతున్నాడని మీకు మంచి చేసిన నాయకుడిని మీ ఇంటికి మేలు చేసిన ప్రభుత్వాన్ని గుర్తించి మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పన మండల అధ్యక్షుడు శ్రీ రెడ్డి చెన్నారెడ్డి సర్పంచులు బ్రహ్మయ్య, వై గంగాధర్ రెడ్డి, ఎంపీటీసీలు కుసుమలత ఫాతిమాభి, బైరాపురం వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి సి రామకృష్ణారెడ్డి సి ఆదినారాయణ రెడ్డి సి వెంకట్రామిరెడ్డి, నన్నూరు వైసిపి నాయకులు తులసి రెడ్డి, శరీఫ్, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



Format C-1
(for candidate to publish in Newspapers, TV)

## Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **KOTLA JAYA SURYA PRAKASH REDDY, H.No.3-29/1, Laddagiri Village, Kodumur Mandal, Kurnool District, A.P. Present Address:- Plot No.53, MK's Home Town, Venkatanayunipalle Road, Dhone, Nandyal District**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here

Name of Election : **GENERAL ELECTION TO ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency :**141-DHONE ASSEMBLY CONSTITUENCY**

**I KOTLA JAYA SURYA PRAKASH REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Case not numbered in Court | Cr.No.114/2024 of Dhone Town P.S., dt.11.04.2024 | FIR Registered on 11.4.2024 | Sec.171-E & 188 r/w 34 IPC. Allegation of violation of MCC Rules, election code and distributed butter milk, water packets |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | | | |

I HAVE NOT BEEN CONVICTED FOR CRIMINAL CASES.
HENCE NOT APPLICABLE

*In the case of election to Council of States or election to Legislative Council by MLAS, mention the election concerned in place of name of constituency.

Format C-1

## Declaration about criminal cases

( As per the Judgment dated 25th September 2018, of the Hon'ble Supreme Court in WP (CIVIL) 536 OF 2011( Public Interest Foundation & ors.V..Union of India & Anr.)

Name and address of Candidate : **Anisetty Nageswara Rao,** S/o Anisetty Subbaiah, resident of D.No. 10-384, Subba Rao Peta, Nandikotkur town and Mandal, Nandyal District, Andhra Pradesh State, Pin code: 518401

Name of Political party : **INDEPENDENT**
(independent candidates should write " Independent" here)

Name of Election : **House of the people**

Name of Constituency : **17, Nandyal Parliament Constituency**

I, **Anisetty Nageswara Rao** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information, the following details about my criminal antecedents :

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | A.C.B. KURNOOL RANGE, KURNOOL | 2/RCO-KUR/ 2012 CC.No. 99/2013 Special judge for trial of ACB cases, Kurnool. | Trail | Section 465, 468, 471, 120(B), 34, and 109 of IPC. Section 13(2) R/W, 13(1)(d) of PC act 1988. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl | Name of Court and Date(s) of Order (s) | Description of Offence(s) and Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | Nil | Nil | Nil |

**Sd/ Anisetty Nageswara Rao**
**Contesting Candidate**
**17-Nandyal Parliamentary Constituency**

# పచ్చ కుట్రలను భగ్నం చేద్దాం : శిల్పా రవిరెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** కూటమి నాయకుల పచ్చ కుట్రలను ఎన్నికల్లో ప్రజలు భగ్నం చేయాలని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం 32వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నంద్యాలలో టీడీపీ అభ్యర్థి చేసిన పనులు శూన్య మన్నారు. కేవలం మూడేళ్ళలో నంద్యాల రూపురేఖలను మార్చేశారన్నారు. ఈ కార్యక్రమంలో శశికళారెడ్డి, అశోక్‌రెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, వెంకటరామిరెడ్డి, దినేష్‌రెడ్డి, అమీర్, మాధవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దస్తగిరిరెడ్డి పాల్గొన్నారు.

**పేద ప్రజల అభ్యున్నతే వైసీపీ లక్ష్యం – శిల్పా నాగినిరెడ్డి**

ప్రజా సంక్షేమం పేద ప్రజల అభ్యున్నతే వైసీపీ లక్ష్యమని శిల్పా నాగినిరెడ్డి అన్నారు. సుపరిపాలన అందించిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నాగిణి రవి సింగారెడ్డి మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో పేద ప్రజల ఇబ్బందులను దగ్గరగా చూసి చలించి వారికి మంచి చేయాలన్న లక్ష్యంతో నవరత్నాలనే పథకాలను రూపొందించి వాటిని అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్ కత్తి శంకర్, విజయ్, మక్బుల్, మన్సూర్, పాంపావలి, అమీర్, న్యాయమత్, దుర్గ, రసూల్, అన్వర్, మాజీ వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న శిల్పా రవి

**ఆఖరి అవకాశమంటూ మోసానికి తెరలేపిన ఫరూక్ – శిల్పా నాగినిరెడ్డి**

ఇరవై ఒక్క సంవత్సరాలు అధికారంలో ఎన్నో పదవులు అనుభవించిన ఫరూక్ నంద్యాలకు చేసింది ఏమి లేదని శిల్పా నాగినిరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆఖరి అవకాశమంటూ మరోసారి మోసానికి తెర లేపారన్నారు. గురువారం సాయంత్రం 34వ వార్డు వెంకటాచలం కాలనీలో మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా నంద్యాల నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చారన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, కృష్ణారెడ్డి, శివాజీ, షబ్బీర్, వలి, అబ్దుల్లా, సత్తార్, హుసేన్, దస్తగిరి, ఆలీసా, హుసేన్‌వలి, నాగరాజు, శివ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను

# మరోసారి సీఎంగా ఆశీర్వదించండి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాం, గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం అందుకోసం మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికయ్యేందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ ప్రజలను కోరారు. గురువారం ముక్కెళ్ల, పెండేకల్లు, ఎద్దులదొడ్డి, కోతికొండ, తుగ్గలి, గిరిగెట్ల, అమీనాబాద్ గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు పెండేకల్లు భాస్కర్‌రెడ్డి, తుగ్గలి శ్రీనివాసరెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అట్లాబసిరెడ్డి, అట్లా గోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఫణిభూషణ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రఘురామిరెడ్డి, ఎంపిటిసి రామాంజనేయులు, ఎంపీటీసీ తుగ్గలి రాజు, గోవర్ధన్‌రెడ్డి, చంద్రన్న, గిడ్డయ్య, వెంకటేష్, రంగడు, లక్ష్మణస్వామి, చిరంజీవి, రాజశేఖర్, చంద్రనూరి శ్రీదేవమ్మకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. సీఎం జగన్ అందించిన సుపరిపాలనకు ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని జగన్ అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పులికొండ నాయక్, వైసీపీ నాయకులు టీడీఎం హుసేని, రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, జి గన్నాథ్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, జిట్టానగేష్‌యాదవ్, ఆర్.హనుమంతు, నాగభూషణ్‌రెడ్డి, శభాష్‌పురం రాఘురెడ్డి, గిరిగెట్ల డాక్టర్ రంగారెడ్డి, బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మండలంలో టీడీపీ అభ్యర్థి విజయానికి

# నాయకులు విస్తృతంగా ప్రచారం



పెద్దహ్యాటలో పార్టీ సీనియర్ నాయకుడు శివప్రకాశ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**హాళగుంద, మేజర్‌న్యూస్ :** మండలంలో టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ విజయానికి నాయకులు, కార్యాకర్తలు గురవారం విస్తృతంగా ప్రచారం చేశారు.మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో ఆదోని మార్కెట్ యార్డు ప్రముక పారిశ్రామిక వేత్త,టీడీపీ సీనియర్ నాయకుడు ఎన్‌సి శివప్రకాశ్, నాయకులు కార్యాకర్తలు ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా శివప్రకాశ్‌ను శాల్వను కప్పి పూలమాలను వేసి ఘనంగా సత్కరించారు.ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు,ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడకు సైకిల్ గుర్తుకే ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.ఆదేవిధంగా వీరభద్రగౌడ సతీమణి పరిమళ,కుమార్తె ఐశ్వర్య,పార్టీ నాయకులు కార్యాకర్తలు ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు.

దేవుడి సొమ్మును కాజేసినట్లు నిరూపిస్తే

# రాజకీయ సన్యాసం తీసుకుంటా

## మార్కెట్‌యార్డు చైర్మెన్ రాజా నారాయణమూర్తి



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ప్యాపిలి పట్టణం బీసీకాలనీలోని రాముల వారి గుడి సొమ్మును కాజేసినట్లు తాను నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని డోన్ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 8వ తేది బుధవారం ఎర్రగుంట్లపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి తనపై చేసిన రాములోరి గుడి సొమ్మును కాజేసినానని, మరుగుదొడ్డ బిల్లులను మింగేశానని చేసిన ఆరోపణలు అవాస్తమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుగుతున్న తనపై ఇలాంటి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి దమ్ముంటే రాములోరి గుడికి సంబందించి రూ.12లక్షలను, మరుగుదొడ్డ స్థలాలను కబ్జా చేసినట్లు నిరూపిస్తే తాను రాజకీయంగా శాశ్వతంగా సన్యాసం తీసుకుంటానన్నారు. ఒకవేళ వారు తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిస్తే వారు కూడా రాజకీయం సన్యాసం తీసుకుంటారా అని సవాలు విసిరారు. పేదలు, దేవుడి సొమ్మును కాజేసే నీచమైన సాంస్కృతి గల కుటుంబం తమది కాదని, తమపై ఆరోపణలు చేసే ముందు వ్యక్తి చరిత్ర ఎలాంటిదో తెలుసుకొని ఆరోపణలు చేయాలని హితవు పలికారు. మీ కుటుంబంలా మా కుటుంబానికి నేరచరిత్ర లేదని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే మా కుటుంబ నైజమన్నారు.

# 12న పోలింగ్ ఏజెంట్ల వివరాలు ఇవ్వాలి



అవగాహన కల్పిస్తున్న రిటర్నింగ్ అధికారి భార్గవతేజ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** 2024సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ తరపున పోలింగ్ ఏజెంట్లు నియమించుకుంటున్న ఏజెంట్ల వివరాలను ఈ నెల 12వతేదీన ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ తెలిపారు. గురువారం నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పోలింగ్ ఏజెంట్ల నియామకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఫారం–10 ఉపయోగించి తమ పోలింగ్ ఏజెంట్లుగా నియమించుకునే వ్యక్తుల వివరాలు 12న రిటర్నింగ్ అధికారికి న మర్పించాలన్నారు. అలాగే ఒక పోలింగ్ కేంద్రానికి ఒక అభ్యర్థి గరిష్టంగా ముగ్గురు పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవచ్చని, వారికి పీవో ఎంట్రీ పాస్‌లను జారీ చేస్తారన్నారు. నియమితులైన పోలింగ్ ఏజెంట్లు 13వతేదీ ఉదయం 5.30గంటలకు తప్పకుండా పోలింగ్ కేంద్రంలో నిర్వహించే మాక్ పోల్ నిర్వహణకు హాజరుకావాలన్నారు. అలాగే 137కర్నూలు అసెంబ్లీకి సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఏజెంట్లుగా నియమించదలచిన వ్యక్తులు ఖచ్చితంగా 137 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు కలిగి ఉండి ఫారం–10 సమర్పించే సమయం లో తమ ఓటరు కార్డు తప్పక జతపరచాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు రాజకీయ పరమైన కండువాలు, బ్యాడ్జిలు వంటివి ధరించడం, తీసుక రావడం చేయకూడదని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకత, నిష్పాక్షపాతను నిర్ధారించడమే ఫారం–10 ఉద్దేశ్యమన్నారు. పోలింగ్ రోజున డ్రై ఫోన్ డే, ప్రింట్ మీడియాలో ప్రకటనలు చేయాలనుకున్న అభ్యర్థులు ముందస్తుగా జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ప్రీ సర్టిఫికేషన్ అనుమతి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, కర్నూలు అర్బన్ తహసీల్దార్ మోహన్‌కుమార్, టౌన్‌ప్లానింగ్ సూపరింటెండెంట్ సుబ్బన్న, ఎలక్షన్ డీటీ ధనుంజయ పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం... రాక్షస పాలనను తరిమేద్దాం

## కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



కోట్లకు స్వాగతం పలుకుతున్న ఏనుగుమర్రి గ్రామ టీడీపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో గత ఐదేళ్ళుగా ప్రజలు రాక్షస పాలనలో అనేక కష్టాలను, సమస్యలను ఎదుర్కున్నారని, మరో నాలుగు రోజులలో రాక్షస పాలన నుండి విముక్తి పొందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని డోన్ నియోజకవర్గం కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దపూదిళ్ళ, మెట్టుపల్లి, ఏనుగుమర్రి గ్రామాలలో కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి గురువారం స్థానిక ఆయా గ్రామాల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కోట్లకు గ్రామాల టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోట్ల మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం మా హయాంలోనే అభివృద్ధి జరిగిందని, మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధి ఎక్కడో ప్రజలకు చూపించాలన్నారు. కావున జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, చిన్నపూదిళ్ళ తూర్పులింగారెడ్డి, రమేష్‌గౌడ్, అలేబాద్ పరమేష్, చంద్రపల్లి ఆచారి, గొల్ల రామ్మోహన్‌యాదవ్, ఎర్రగుంట్లపల్లె బత్తుల రమేష్‌రెడ్డి, మామిళ్ళపల్లె మోహన్, పెద్దపూదిళ్ళ కాంతారెడ్డి, సంజీవరెడ్డి, జింకల గోపాల్, మోపూరి రాంభూపాల్, పెద్దపూదిళ్ళ గ్రామ టిడిపి నాయకులు గడ్డం ప్రసాద్‌రెడ్డి, హోసూర్ రంగారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మెట్టుపల్లి గ్రామ టిడిపి నాయకులు సుదర్శన్, పురుషోత్తంరెడ్డి, సుంకన్న, నాగమల్లు, ఏనుగుమర్రి గ్రామ టిడిపి నాయకులు మోపూరి రామకృష్ణ, మోపూరి రాము, అరిగెల శివశంకర్, , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి డ్రై డే

## – జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ పోలింగ్ సమయం ముగిసే వరకు మద్యం దుకాణాలు, వైన్‌షాపులు, బార్లు, రెస్టారెంట్లతో సహ అన్ని దుకాణాలు మూసివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు ఎక్సైజ్, సెబ్, పోలీస్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఆదేశించారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి డ్రై డే అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లో 48 గంటల ముందు నుంచి మద్యం, మత్తు పదార్థాల విక్రయాలపై పూర్తి నిషేధం అమలు చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ మద్యం తరలించే సమస్యాత్మక రూట్ల వివరాలను సంబంధిత అధికారులకు ఇవ్వాలని అడిషనల్ ఎస్పీ రమణ కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూంలో జిపిఎస్ ట్రాక్ వెహికల్స్‌ను గమనిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్‌పోస్టు, సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా దృశ్యాలను పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న మూడు రోజులు అత్యంత కీలకమని నగదు, మద్యం, వస్తువుల పంపిణీలపై దృష్టి సారించి నియంత్రించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్, డిటిడబ్ల్యూ వెంకటశివప్రసాద్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### చంద్రబాబు బూటకపు హామీలు

# నమ్మవద్దండి : విరుపాక్షి

ఆలూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో చంద్రబాబు ఇచ్చే బూటకపు హామీలను నమ్మవద్దని ఆలూరు వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరిలో తమ నివాసంలో వారు వివిధ గ్రామాల నుండి వచ్చి వైసిపిలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే ఆస్పరి, హొళగుంద మండలాల్లో వైసిపి సీనియర్ నాయకులు వైకుంఠం మల్లికార్జున, మాజీ ఎంఎల్‌సి మసాల పద్మజ, యువ నాయకులు బుసినే చంద్రశేఖర్‌లు చిన్నహోతూరు, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు 2014 ఎన్నికల ముందు రైతు రుణమాఫి చేస్తానని మాట ఇచ్చి తప్పారని అలాగే వేదావతి, గుండ్రేవుల ప్రాజెక్టులను నిర్మిస్తానని కేవలం భూమి పూజలకే పరిమితం చేశారని అన్నారు. ఇప్పుడు టిడిపి తరుపున పోటీలో ఉంటున్న నాయకులు ఇంచార్జిగా ఉండి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించలేదన్నారు. అలాగే ఆలూరు, ఆస్పరి మండలాల నుండి చాలా మంది పనుల లేక వలసలు పోతున్నా పట్టించుకున్న పాపానలేదని వారికి ఉపాధి పనులను కూడా కల్పించలేకపోయారని అన్నారు. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం రైతులకు భరోసా కల్పించి వారిని అమ్మఒడి, చేయూత, ఆసరా, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతో ఆదుకున్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాలతో పాటు ఇవ్వని హామీలను కూడా బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో చేర్చారని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థలను రద్దు చేయించి టిడిపి అవ్వ,తాత ఉసురు పోసుకున్నారని రాష్ట్రంలో దాదాపు పెన్షన్‌కు వెళ్లి ఎండదెబ్బలకు వంద మంది దాక చనిపోయారని అన్నారు. వాటంటీర్లను తీసివేయించిన చంద్రబాబు వారికి 10 వేల జీతం ఎలా అందిస్తారని అన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రాకుంటే వైసిపి చేపట్టిన సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. వైఎస్ జగనన్న తాను నిర్వహించిన సర్వే ప్రకారం విరుపాక్షి అయితేనే ఆలూరులో విజయం సాధిస్తారనే నమ్మకంతో తనకు టికెట్ కేటాయించారని కాని మాజీ మంత్రి జయరాం కుట్రలు పన్ని వైసిపి నాయకులను బెదిరించి తనను ఓడించాలని కంకణం కట్టుకున్నారని వారు కేవలం సోదరుల ఎదుగుదల మాత్రమే చేశారని నేను వారి లాగ డబ్బుకు ప్రాధాన్యం ఇవ్వనని తనకు సేవ ముఖ్యమని కరోనా సమయంలో మండలంతో పాటు అందరికి సహాయ కార్యక్రమాలు చేశానని అన్నారు. నేను ప్రతి మండలంలో సగం గ్రామాలకు ఏదో విధంగా ఆర్థిక సహాయం అందించానని దేవాలయాలు, కమ్యూనిటి హాల్‌లు, పేద ప్రజల కోసం సహాయం చేశానని అన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ఆలూరులో పోటీ చేస్తున్న తనను ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మారయ్య, ఇందుశేఖర్‌రెడ్డి, సర్పంచ్ హరికృష్ణ, ఎంపిటిసి బసవరాజు, అనిల్, జహీర్, లోకేనాథ్, వెంకటేష్, నాయక్, రాము నాయక్, భీమానాయక్‌లు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న విరుపాక్షి



మొలగవల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న విరుపాక్షి భార్య రామాంజినమ్మ

## బీసీకి మద్దతుగా టీడీపీలో చేరిన అవుకు వైకాపా నాయకులు

బనగానపల్లె, మేజర్‌న్యూస్ : ఎన్నికలు సమీపిస్తున్నవేళ బనగానపల్లె నియోజకవర్గంలో రోజురోజుకు టీడీపీలోకి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. అవుకు పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు శివ, అసదుల్లా, బషీర్, ఇమామ్, మహమ్మద్ హుసేన్, బాల రామాంజనేయులు, రామకృష్ణ, తదితరులు వైకాపాను వీడి బీసీ ఇందిరమ్మ సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచితస్థానం కల్పించడం జరుగుతుందని పార్టీ కోసం అందరూ కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డిని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాలని తెలిపారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీసీ ఇందిరమ్మ

### రాష్ట్రంలో తెలుగుదేశం గాలి వీస్తుంది..

## ఆలూరులో టిడిపి జెండా ఎగురుతుంది..

ఆలూరు, హాలహర్వి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గాలి వీస్తుందని వచ్చే ఎన్నికల్లో ఆలూరులో టిడిపి విజయం ఖాయమని ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడ అన్నారు. గురువారం హలహర్వి,గూళ్యం గ్రామాలలో వారు సుడిగాలి పర్యటన చేశారు. ఈసందర్భంగా హర్థిగేరి గ్రామం నుండి యువ నాయకులు గిరిమల్లేష్ గౌడు ఆధ్వర్యంలో మాచాపురం సుంకన్న, వెంకటరాముడు,పశుపుల వీరేష్,శేని,మల్లయ్య,కంటింటి శివ,రామకృష్ణతో పాటు సుమారు 50 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. అలాగే కురుకుంద గ్రామంలో క్రికెట్‌టీమ్ యువత కలిసి వారికి మద్దతు పలికారు. హెబ్బటం గ్రామం నుండి విష్ణురెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపిలోకి వీరభద్రగౌడు సమక్షంలో చేరారు. గూళ్యం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బటన్ లు నొక్కి కేవలం వైసిపి కార్యకర్తలకు,నాయకులకు డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నారని అన్నారు. చంద్రబాబు యువతకు ఉద్యోగ అవకాశాలు కియా వంటి పరిశ్రమలు తెచ్చారని కాని వైసిపి ప్రభుత్వంలో వారికి కమీషన్‌లు ఇవ్వలేక పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లాయని అన్నారు. జగనన్న ఎన్ని బటన్‌లు నొక్కినా అవి కేవలం పేదవాడి నుండి రాబట్టిన పన్నుల రూపమేనని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు మంచి చేసే చంద్రబాబును ఎన్నుకోవాలని హత్య రాజకీయాలు చేసి జగన్‌ను కాదని అన్నారు. కేవలం ఎంపి సీటు కోసం చిన్నాన్నను హత్య చేయించిన జగన్ ఇప్పుడు చెల్లెలు వేసుకున్న దుస్తులపై కూడా కామెంట్లు చేస్తున్నారని అన్నారు. యువత మేలుకోవాలని చంద్రబాబు వస్తే నిరుద్యోగ భృతితో పాటు మూడు గ్యాస్ సిలెండర్లు దాదికి ఉచితంగ అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజశేఖర్ గౌడు, పాలాక్షి,లింగమల్లప్ప,పంపన్న,గాదిలింగప్ప, మారుతి,శ్రీధర్,నాగరాజులు పాల్గొన్నారు.




పార్టీలోకి చేరిన వారికి కండువా వేస్తున్న వీరభద్ర గౌడు

## సవాల్‌కు సిద్ధం

### తేది, టైం చెబితే రాములోరి గుడిలో చర్చకు మీరు సిద్ధమా....

### ఎర్రగుంట్లపల్లె పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి



ప్యాపిలి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని బీసీకాలనీలో వెలసిన శ్రీరాముల వారి గుడికి సంబంధించి రూ.12లక్షలు కాజేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెబుతున్న డోన్ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి విసిరిన సవాలును స్వీకరిస్తూ, మీరు డేటు, టైం చెబితే రాములోరి గుడిలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని వైకాపా నాయకులు ఎర్రగుంట్లపల్లె పోతిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, భూశెట్టి చిన్నసుంకయ్యలు అన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే మరుగుదొడ్ల స్థలాలను, సాక్షాత్తు రాములోరి గుడి సొమ్ము రూ.12లక్షలు మేరా మింగేయడం ప్యాపిలి పట్టణ ప్రజలకు తెలిసిన విషయమేనన్నారు. మీకు నిజంగా ధైర్యం ఉంటే టైం, డేట్ చెబితే రాములోరి గుడిలో స్వామి వారి ఎదుట నిజానిజాలు తెల్చుకోవచ్చని, అందుకు మీరు సిద్ధంగా ఉన్నారా అని ప్రతిసవాలు విసిరారు.

### ఇందిరమ్మ రాజ్యం రావాలంటే

## కాంగ్రెస్ అధికారంలోకి రావాలి : నవీన్‌కిషోర్

ఆలూరు, మేజర్‌న్యూస్ : దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆలూరు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఆరకట్ల నవీన్ కిషోర్ అన్నారు. గురువారం ఆలూరు మండలంలోని హులేబీడు, తుంబలబీడు గ్రామాల్లో వారు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఏపికి ప్రత్యేకహోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కేంద్రంలో, రాష్ట్రంలో రావాలని అన్నారు. రాహుల్ గాంధిని ప్రధానమంత్రిగా, వైఎస్ షర్మిలరెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. సొంత అన్నను ఎదిరించి తప్పును తప్పుగా భావించి చిన్నాన్న హంతకుల కోసం పోరాటం చేస్తుందని అన్నారు. విభజన హామీలు కావాలన్నా ఐదు వందలకే గ్యాస్‌సిలెండర్లు ఇవ్వాలన్నామహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఆలూరు నియోజకవర్గంలో తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యంతో పాటు వేదావతి, నగరడోణ రిజర్వాయర్‌ల నిర్మాణం,ప్రతి మండలంలో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంతో పాటు ఏబిసి కెనాల్‌కు హంద్రీనీవా నుండి సాగునీరు అందిస్తామని అన్నారు. అలాగే పందికోన రిజర్వాయర్‌తో పాటు ప్రతి మండలకేంద్రం నుండి గ్రామాలకు బి.టి రోడ్లు వేస్తామని అన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, సంపత్, బాబు, లక్ష్మన్న, వినోద్, రాజులు పాల్గొన్నారు.



హులేబీడులో ప్రచారంలోఆరకట్ల నవీన్ కిషోర్

## వైసీపీలో చేరిన తిప్పనూరు టిడిపి నేతలు

### ★ బుట్టా గెలుపుకు కృషి చేస్తాం



పార్టీలోకి చేరిన వారితో బుట్టా రేణుక, ప్రతుల్

ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి : వైసిపిలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది.. రోజుకు వందల సంఖ్యలో టిడిపి, బిజెపి జన సైనికులు ఎమ్మిగనూరు అభ్యర్థి బుట్టా రేణుకమ్మ గెలుపు ధ్యేయంగా, జగనన్న పాలనపై ఆసక్తితో ముందుకు వస్తున్నాం అంటున్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో గోనెగండ్ల మండలం తిప్పనూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నాగార్జునరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్, చాకలి మల్లికార్జున, చాకలి రంగన్న, చాకలి రఘు, తలారి జయరాముడు, చాకలి మద్దిలేటి, కురువ శ్రీరాములు, లాల్‌బాషా, జయ్యప్ప, మాజీ సర్పంచ్ హనుమంతు, నరసింహుడు, రాజబాబు, సుదర్శన్, జయరాజులతో పాటు 300 మంది వైకాపాలోకి బుట్టారేణుక, ప్రతుల్ లు సాదరంగా ఆహ్వానించారు. గోనెగండ్ల మాజీ ఎంపిపి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి.. ఎమ్మిగనూరు ప్రాంత అభివృద్ధి కోరకు ఇక్కడి నుండి బుట్టారేణుకమ్మను గెలిపించాలన్నదే మా ముందున్న సంకల్పం అన్నారు. రాష్ట్రంలో జగనన్న పాలనకు ఆకర్షితులు అయ్యాం కావున వైకాపాతోనే అభివృద్ధి , సంక్షేమం అందుతుందని మానమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పెద్దారెడ్డి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

# ఎవరికీ భయపడవద్దు : బీసీ జనార్థన్‌రెడ్డి

అవుకు, మేజర్‌న్యూస్ : నిర్భయంగా దాదాపు 4 శతాబ్దాల తరువాత వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని ఓటు వేయాలని కొండమనాయునిపల్లె ప్రజలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన గురువారం కొండమనాయుని పల్లె, జూనుంతల గ్రామాల్లో ప్రజాగళం సందర్భంగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ దాదాపు 4శతాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి ఈ పల్లెలు గురయ్యాయని వీటిని తాను అన్ని విధాల అభివృద్ధిలోకి తీసుకొని వస్తానని హామి ఇచ్చారు. తాండాలకు సంబంధించి ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి వారికి కూడా న్యాయం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత వృద్ధాప్య ఫించన్‌ను 4వేల రూపాయలు అందిస్తుందని అలాగే స్త్రీశక్తి పథకం ద్వార మహిళలకు 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడమేకాక బస్సు ప్రయాణం కూడా ఉచితంగా అమలు చేస్తామని అన్నారు. అంతేకాకుండా 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల్లోపు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ. 1500 అందజేస్తామని అన్నారు. కొండమనాయునిపల్లె గ్రామానికి జనార్ధన్ రెడ్డి చేరుకోగానే గ్రామ ప్రజలు అత్యంత ఉత్సాహంగా సాదర స్వాగతాన్ని పలికారు. రెండు గ్రామాలు పసుపుమయంగా మారిపోయాయి. ఈ కార్యక్రమంలో ఆకుల నాగిరెడ్డి, శివారెడ్డి, గూడాల మురళీ ధర్ రెడ్డి, గూడాల ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఐ.వి పక్కీరారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చల్లా విజయ భాస్కర్ రెడ్డి, మోట్ల రామిరెడ్డి, పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రజాగళం సభలో ప్రసంగిస్తున్న బీసీ

This may be published in Newspapers and TV from the day following the last date
**for withdrawal of candidature and up to 08-04-2024..**

**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: BC JANARDHAN REDY S/O LATE B.C.GURREDDY, H.No. 10-96, Near Old Bus stand, BC Gurreddy colony, 140-BANAGANAPALLE ASSEMBLY CONSTITUENCY, Nandyal District.

Name of political party: Telugu Desam Party

(Independent candidates should write "Independent" here)

Name of Election A.P. Assembly General Elections -2024

*Name of Constituency: 140-Banaganapalle Assembly Constituency

I, BC JANARDHAN REDDY (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | 1) JFCM court, Banaganapalle. | C.C No. 168 / 2024 Dated: 22-07-2024 for appearance | Pending | 1). U/s 341 r/w 34 of I.P.C.Restraing the general public place by parking water tanker and causing in conveyance to the passes and the defacto complainant i.e. YD Vigneswarudu. |
| 2 | 2) No charge sheet as it is bindover case. | Cr No. 263/ 2023, of Banaganapalle P.S.Dated: Nil as it is bindover case. | Pending | 2) Sec. 151 of Cr. P.C. Bind over case |
| 3 | 3), JFCM Court, Banaganapalle | C. C No. 10 /2024, Dated:27-04-2024 for appearance | Pending | 3) Sec. 171 and 188 of I.P.C.Trespassed in to the premises of Urdu gar and Sadhikahan building without any permission from the government officials and caused damage by illegal constructions. |
| 4 | 4) No charge sheet as it is bindover case. | Cr.No 133/2023, of Nandyal 3 town P.S. Dated: Nil as it is bindover case. | Pending | 4) Sec. 151 of Cr. P.C. To prevent causing disturbance to the public |
| 5 | 5) JFCM Court, Banaganapalle. | 5)C.C No. 260 /2023, Dated: 30-05-2024 for appearance. | Pending | 5) Sec. 341 r/w 34 of I.P.C. organiged public meeting with general public and causing obstruction to the passers and vehicles in the public road |
| 6 | 6) No charge sheet as it is bindover case and preventive arrest. | 6) Cr.No 298/2021, of Banaganapalle P.S. Dated: Nil as it is bindover case. | Pending | 6) Sec. 151 of Cr. P.C. Preventive arrest when they are going to participate in dharna. |
| 7 | 7) Honourble S.C., S.T. court, Kurnool | 7) S.C. /S.T. No. 75/2021, on file of Honourble S.C., S.T. court, Kurnool | Pending | Pending7) Sec. 447, 427 r/w 34 I.P.C and 3 (g), (r), (u) of SC/ST (POA) Criminal trespass followed by damage to the property against a S.T person and also atrocity made on defacto complainant by upper class people |

**Format C-1**

## Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **Dara Shekhar**
D/No.1-140, Allur Village, Uyyalawada Mandal, Nandyala District, Andhra Pradesh-518134.

Name of Political Party: **Jaibhim Rao Bharat Party**
(Independent Candidates should write "Independent "here)

Name of Election: **General Elections to Assembly 2024**

Name of Constituency: **Allagadda Assembly Constituency**

I Dara Shekhar (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| SI. NO. | Name of Court | Case No & dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Junior Civil Judge Court Koilakunta. | C.C.150/2023, 23/02/2023. | pending | Sec 324, 506 IPC, Voluntarily causing hurt by dangerous weapons. |

**(B) Details about cases of convention for criminal offences**

| SI. NO. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punished imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL |

**Sd/- Dara Sekhar**
Contesting Jaibhim Rao Bharat Party
134 Allagadda Assembly Constituency

**FORMAT C-1**

## Declaration about Criminal Cases

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: **BARAGODLA HUSSAIN BASHA**
S/o.B.Hussain Peera, H.No.4-3/H, SC Colony, Kotakandukuru Village, Allagadda Mandal, Nandyal District Andhra Pradesh, Pin code: 518543.

Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH**

Name of the Constituency : **134 ALLAGADDA ASSEMBLY CONSTITUENCY**

I, Baragodia Hussain Basha a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

| SI. NO. | Case NO. And dated | Status of the Case (s) | Section of the concerned and brief description of offence(s). |
|---|---|---|---|
| 1. | SHO of Allagadda Rural P.S. Date of occurrence 01-11-2014 no.158/2014. FIR | Judicial First Class Magistrate Court Allagadda Case transferred Vth Addi District and Sessions Judge Court Tirupati. Summons pending. | u/s 379 IPC and Sec 29(1) (2) (b) of AP Forest Act 1967 and Rule 3 of A.P.Forest Product and Transits Rule 1970 sec 3 of PDPP Act 1984. |
| 2. | 3) SHO of Rudravaram P.S. Date of occurrence 26-01-2022 FIR in No.17/2022 SC.No.133/2023. | Trial Pending in Asst Sessions Judge Court Allagadda. | u/s 147, 148, 324, 307, r/w 149 IPC. |
| 3. | SHO of Nandyal Taluka P.S. Date of occurrence 12-09-2015 FIR No.233/2015 in C.C.No.992/2015. | Case transfer to Red Sandal Vth Addl District and Sessions Judge Court Tirupati. Trial pending. | u/s 379 IPC Rule 3 of A.P.Red Sandal possession Rule 1989 and Rule 3 of A.P.Sandal wood and Red Sandal Transist rule 1976 and 20(1) © II, III of A.P.Forest Act 1967 and A.P.Forest Act Rule 29 II (B)-1967 |

**Sd/- BARAGODLA HUSSAIN BASHA**
**134, ALLAGADDA CONSTITUENCY**

| | | | | |
|---|---|---|---|---|
| 8 | 8) Honourble S.C., S.T. court, Kurnool. | 8) S.C. /S.T. No. 175/2021, on file of Honourble S.C., S.T. court, Kurnool | Pending | Pending 8) Sec. 324, 307, 147, 148, 341, r/w 149 of I.P.C. Sec. 3 (1) (r) 3(1) (s), SC/ST. (POA).Abusing in the name of caste and attempt to commit murder and wrongful restraint by way of rioting and causing injury.t |
| 9 | 9) No Charge Sheet as it is bindover case. | 9) No Charge Sheet as it is bindover case. | Pending | 9) Sec. 151 of Cr. P.Cpreventive arrest for causing gathering of public |

**(B) Details about cases of conviction for criminal offences:**

| S1. no. | Name of Court &date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NO | Not Applicable | Not Applicable |
| 2 | NO | Not Applicable | Not Applicable |
| 3 | NO | Not Applicable | Not Applicable |
| 4 | NO | Not Applicable | Not Applicable |
| 5 | NO | Not Applicable | Not Applicable |
| 6 | NO | Not Applicable | Not Applicable |
| 7 | NO | Not Applicable | Not Applicable |
| 8 | NO | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, **mention the election concerned in place of name of constituency.**

sd/ BC Janardhan Reddy
Contesting Candidate-TDP
140-Banaganapalle Assembly Constituency

# ఖాళీ బిందెలతో మహిళలు నిరసన


ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్.యం.టీ 6వ లైన్‌లో గత 20 రోజుల నుంచి కొళాయిలకు తాగునీరు రావడం లేదంటూ నిరసిస్తూ ఆ ప్రాంత మహిళలు ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసనతెలిపారు. మున్సిపల్ అధికారుల తీరును వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు రాధా,నాగరాజులు మాట్లాడుతూ..మున్సిపల్ కమిషనర్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అసలు పట్టించుకోవడం లేదన్నారు. తాగడానికి కొళాయిలకు అసలు నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనాఅధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కారం చూపాలని వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు రాముడు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మిత్ర కీటకాలకు ఎఫికాన్ అనువైనది -బిఎఎస్ఎఫ్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** భారతీయ రైతులకు ఎఫికాన్ సహాయపడుతుంది. లేబుల్ సూచనల ప్రకారం అప్లై చేసి నప్పుడు, పరాగసంపర్కాలతో సహా, లక్ష్యంకాని జీవరాశులు మరియు మిత్ర కీటకాలకు కూడా ఎఫికాన్ అత్యధికంగా అనువైనదని గిరిధర్ రణువ, బిజినెస్ డైరెక్టర్అగ్రికల్చరల్ సొల్యూషన్స్, బిఎఎస్ఎఫ్ ఇండియా పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఆసియా పసిఫిక్ వ్యూహానికి అనుగుణంగా, స్థానిక మార్కెట్ అవసరాల కోసం ప్రత్యేకంగా పరిష్కారాలను బిఎఎస్ఎఫ్ అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రతి ఒక్కటి వ్యవసాయంపై ప్రేమతోనే. భూమిపై అతిపెద్ద పని, కీటకాల నుంచి పంటలను రక్షిం చడం, ఉత్పాదకత పెంచడమే భారీ సవాలును విజయ వంతంగా ఎదుర్కొనేందుకు సహాయపడటానికి మేము మా నైపుణ్యాన్నివినియోగిస్తామని సిమోన్ బర్గ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిఎఎస్ఎఫ్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్, ఆసి యా పసిఫిక్ పేర్కొన్నారు. తన యొక్క అంతర్వాహిక గుణాల వల్ల, కొత్త పంట వృద్ధికి కూడా ఎఫికాన్ సుదీర్ఘ కాలం అవశేష నియంత్రణ ఇస్తుంది. రసంపీల్చు కీటకాలను అదుపు చేయడంలో రైతులకు సహాయ పడేందుకు ఈ బిఎఎస్ఎఫ్ యొక్క నిబద్ధతను పున రుద్ఘాటిస్తోంది. ప్రత్తి, కూర గాయలు లాంటి అనేక రకాల పంటల్లో చీడ పీడలపై సమర్థ వంతంగా, సుదీర్ఘ కాలం రక్షణ కల్పించేందుకు"ఎఫికాన్" యొక్క ఈ మైలు రాయి ప్రపంచవ్యాప్తంగా రైతు లకు సహాయపడే కీటకనాశిని పోర్టుఫోలియోను అభివృద్ధి చేయాలన్న మా లక్ష్యానికి సపోర్టు చేస్తుందని అంటున్నారు.

# తెదేపా మాయమాటలు నమ్మి ఓటేయకండి


ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ పత్తి నారాయణ, సర్పంచ్ చీపాటి సంజీవ రాయుడు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ఓట్లు వేయరాదని అభివృద్ధి చేసిన వారిని చూసి ఓట్లు వేయాలని గోడిగనూరు ఎంపీటీసీ పత్తి నారాయణ, గ్రామ సర్పంచ్ చీపాటి సంజీవరాయుడు ప్రజలను కోరారు. గురువారం కోడిగునూరు గ్రామంను గ్రామ అభివృద్ధి చూసి వైయస్సార్సీపి ఆళ్లగడ్డ నియోజకవర్గం అభ్యర్థి శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డి, పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి లు చేసిన అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని గ్రామ ఎంపీటీసీ పత్తి నారాయణ, సర్పంచ్ చీపాటి సంజీవరా యులు వైఎస్ఆర్సిపి నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిం చారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను, నవరత్నాలు, అమ్మ ఒడి తోపాటు, రైతు భరోసా, పొదుపు రుణాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాల వల్ల కోట్ల రూపాయలతో గ్రామానికి అభివృద్ధి జరిగిందని ఈ అభివృద్ధి పనులను చూసి ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నానుబాలసంజీవ రాయుడు, కృష్ణయ్య, నరసింహారెడ్డి, చిపాటి యోహాను, సువార్తయ్య లక్ష్మయ్య గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అనుమతి తీసుకోవాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 13వ తేదీ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భాన్ని పురస్కరించుకుని పత్రికల్లో ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ ఆఫ్ మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రెండు రోజుల ముందుగా ఈ నెల 12,13తేదీలలో ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనలకు ఎంసీయంసీ ధృవీకరణ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగేపత్రికా యాజమాన్యాలు కూడా ఎంసీ, ఎంసీ ధృవీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికలలో రాజకీయ పార్టీల, అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించరాదని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అల్లర్లు జరగకుండా రీపోలింగ్ లేకుండా చర్యలు

**(మొదటి పేజి తరువాయి)**

కలెక్టర్ సృజనతో కలిసి గురువారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లాలో 18 అతిసమస్యాత్మక, 320 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఇప్పటికే 301 ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించామని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన రోజు నుండి ఇప్పటి వరకు 2,186 కేసులు నమోదు చేశామని, అలాగే 5,574 మందిపై బైండోవర్ కేసులు పెట్టామని ఆయన చెప్పారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వ్యవహారంలో 13 కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు జిల్లాలో 8కోట్ల 19లక్షల 8వేల రూపాయల నగదు, 17వేల లీటర్ల ఎన్‌డిపిఎల్ మద్యం, 1.90 లక్షల లీటర్ల నాటుసారా బెల్లం ఊట, 785.466 గ్రాముల బంగారం, 2.45 లక్షల విలువైన మెటల్స్ స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుండి 790 కేసులు నమోదు చేశామని ఆయన చెప్పారు. 1775 గ్రామసభలు నిర్వహించామని, 420 పల్లె నిద్రలు చేశామని ఆయన వెల్లడించారు. పోలింగ్‌కు ముందు రోజు నుండి మద్యం దుకాణాలను బంద్ చేయిస్తున్నామని, డ్రై డేస్‌గా పాటిస్తామని, అన్ని నియోజకవర్గాల్లో 144వ సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఇవిఎంలు కర్నూలులోని రాయలసీమ యూనివర్శిటీ చేరేంత వరకు 144వ సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన చెప్పారు.

# పోలింగ్‌కు అంతా సిద్ధం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** కర్నూలు జిల్లాలో పోలింగ్‌కు అంతా సిద్ధమైందని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ సృజన చెప్పారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో2,204 పోలింగ్ కేంద్రాలుండగా అన్ని కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మొత్తం పోలింగ్ కేంద్రాలు 1,096 ఆవరణల్లో ఉన్నాయని ఆమె చెప్పారు. రాష్ట్రంలో అత్యధికంగా 20లక్షల 54వేల 563 మంది ఓటర్లున్న కర్నూలు జిల్లాలో ప్రతి ఓటరు ప్రశాంతంగా ఓటు వేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మంది కూర్చునేం దుకు వీలుగా కుర్చీలు ఏర్పాటు చేస్తున్నామని, ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా షామి యానాలు వేయిస్తున్నామని, మంచినీటి సౌకర్యం, టాయ్‌లెట్లు, వాటికి నిరంతర నీటి సరఫరా, మంచినీటి వ్యవస్థ కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆమె చెప్పారు. ఓటు వేసేందుకు వచ్చే వారు అనారోగ్యానికి గురైతే వారికి వెంటనే చికిత్స చేసేందుకు వీలుగా వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నామని, అక్కడ ప్రాథమిక వైద్యం అందించేందుకు అన్ని వసతులు కల్పిస్తామని ఆమె చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్‌లు ఉంటాయని, 2 పోలింగ్ స్టేషన్లు ఒకటే ప్రాంగణంలో ఉంటే ఒక వీల్ చైర్, అంతకు మించిన ఉంటే 2 వీల్‌చైర్లు అందుబాటులో ఉంటాయని ఆమెచెప్పారు. పోలింగ్ ఆఫీసర్‌కు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్‌ను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరని, తాను ఓటు వేసేందుకు వెళ్లినా ఇదే వర్తిస్తుందని ఆమె స్పష్టంగా చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో 20,05,000 ఓటరు స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన వాటిని కూడా శుక్రవారంసాయంత్రంలోగా పంపిణీ చేస్తామని ఆమె చెప్పారు. జిల్లాలో కొత్తగా 3.34 లక్షల మందికి ఓటు హక్కు రాగా, అందులో 9వేల ఎపిక్ కార్డులు మినహా మిగిలిన కార్డులన్నీ సంబంధిత వ్యక్తులకు చేర్చామని, మిగిలినవి కూడా చేర్చే ప్రయత్నం చేస్తామని, ఎపిక్ కార్డులు అందని వారు నేరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి సంబంధిత ధృవపత్రాలు చూపించి ఓటు వేయవచ్చని ఆమె చెప్పారు.

**28 మోడల్ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు :** జిల్లాలో 28 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సృజన చెప్పారు. కర్నూలులో 1, పత్తికొండలో 5, కోడుమూరులో 4, ఎమ్మిగనూ రులో 3, మంత్రాలయంలో 4, ఆదోనిలో 1, ఆలూరులో 6, పాణ్యంలో 4 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని ఆమె వెల్లడించారు. అలాగే, కేవలం 30 సంవత్సరాల లోపు యువ అధికారులు నిర్వహించేలా 2 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఆమె చెప్పారు. అవి ఒకటి కర్నూలులో, మరొకటి ఆదోనిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అలాగే కేవలం మహిళలే నిర్వహించేలా 8 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, పాణ్యంతో కలుపుకుని అన్ని నియోజకవర్గాల్లో ఇలా ఒక్కొక్కటి ఉంటాయని ఆమె వెల్లడించారు. ఇక, దివ్యాంగులే నిర్వహించలా 2 పోలింగ్ కేంద్రాలు కర్నూలు నగరంలో ఏర్పాటు చేస్తున్నామని ఆమె చెప్పారు.

**వందశాతం దిశగా హోమ్‌ఓటింగ్ :** పోలింగ్ కేంద్రానికి రాలేని వృద్ధులు, దివ్యాంగులను గుర్తించిన వారికి ఇంటి వద్దే ఓటు వేయించే కార్యక్రమం వందశాతం దిశగా పయనిస్తోందని కలెక్టర్ సృజన చెప్పారు. ఇలాంటి వారిని 997 మందిని గుర్తించగా, గురువారం మధ్యాహ్నం వరకు 926 మందిచే ఓటు వేయించామని, మిగిలిన 73 మందితో కూడా పూర్తి చేయించే ప్రయత్నం చేస్తున్నామని ఆమె చెప్పారు.

**భారీగా పోస్టల్‌బ్యాలెట్ ఓట్ల నమోదు :** జిల్లాలో 21,011 మంది పోస్టల్ బ్యాలెట్ల కోసం దరఖా స్తు చేసుకోగా, 6వ తేదీ నుండి ప్రారంభమైన ఫెసిలిటేషన్ సెంటర్లలో 17,813 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ సృజన చెప్పారు. ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం 8వ తేదీన ముగియాల్సిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ 9వ తేదీ కూడా కొనసాగించామని ఆమె చెప్పారు.

**ఫోన్ నెట్‌వర్క్ అందుబాటులో లేని 8 కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్లు :** ఓటరు ఎలాంటి భయం లేకుండా ఓటు వేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సూక్ష్మస్థాయిలో పరిశీలిం చామని, ఇందులో 8 పోలింగ్ కేంద్రాల లోపల ఫోన్ నెట్ వర్క్ పని చేయడం లేదని గుర్తించామ ని, ఇక్కడ సమస్యలు తలెత్తకుండా చూసేందుకు మైక్రో అబ్జర్వర్లను, బిఎల్‌ఓలను మొబైల్ ఫోన్ల తో పోలింగ్ కేంద్రం బయట ఉండేలా ఏర్పాటు చేశామని ఆమె చెప్పారు. పోలింగ్ రోజున విధు ల్లో ఉంటున్న ఉద్యోగుల రక్షణ, వారికి అవసరమయ్యే మౌళిక వసతులన్నీ కల్పించామని ఆమె చెప్పారు.

సూర్య




# కర్నూలు నగరంలో వర్షం



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో గురువారం సాయంత్రం మంచి వర్షం కురిసింది. గత కొన్ని వారాలుగా ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలకు ఈ వర్షం కాస్త ఊరటను ఇచ్చింది. నగరంలో సుమారు అరగంటకుపైగా వర్షం పడింది. దీంతో నగరంలోని పలు కాలనీల్లో వర్షపు నీరు నిల్వ నిలిచింది.



సాయంత్రం కురిసిన వర్షంతో నగర ప్రజలు కాస్త ఉక్కపోత నుంచి ఉపశమనం లభించింది. ఈ వారంలో వాన పడటం ఇది మూడోసారి.



# ప్రజా ప్రభుత్వానికి మరోసారి మద్దతు ఇవ్వండి



**కల్లూరు, మేజర్ న్యూస్:** ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మరోసారి మద్ధతుగా నిలవాలని పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారంం కల్లూరు అర్బన్ పరిధిలోని 29, 30, 31, 37, 41వవార్డులలో తనయుడు కాటసాని శివనరసింహారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుత్తి పెట్రోలు బంకు, ఉద్యోగ నగర్, గట్టయ్యనగర్, శరీన్‌నగర్, రాఘవేంద్రనగర్‌లలో రోడ్‌షో నిర్వహించారు. 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించాలని కోరారు. సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది రాష్ట్ర ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంగాల సుదర్శన్‌రెడ్డి, దండు లక్ష్మికాంతరెడ్డి, మిద్దెచిట్టెమ్మ, గాజుల శ్వేతారెడ్డి, సాన నివాసులు మైతాపు నరసింహులు, సింగిల్‌విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు శివారెడ్డి, తిరుపాల్, భాస్కర్‌రెడ్డి, తిరుమలేష్‌గౌడ్, హుసేన్, అల్లం, పీడీ బాష, స్వామిరెడ్డి, ఎరుకలి చంద్రశేఖర్, బోయ శ్రీనివాసులు, మురళి, స్వామి, గంగులు, మాధవస్వామి, ప్రతాప్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల

# అభివృద్ధికై పాటుపడతా

- ★ పేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రధాన ఎజెండా
- ★ రానున్నది జగనన్న పాలనే
- ★ మీఇంటి ఆడపడచుగా దీవించండి
- ★ చేనేతలతో పాటు అన్ని వర్గాలకు రాచబాట వేస్తా
- ★ వైకాపా అభ్యర్థి బుట్టారేణుక

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నా కుటుంబం లాంటి బడుగు బలహీన వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందని , పేద కుటుంబాలను ఆదుకోవడమే నా ముందు ఉన్న ప్రదాన ఎజెండా అంటూ ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణంలో 7,8, 18,19,20, 21, వార్డులతో పాటు ఎస్సీ, ఎస్టీ బిసి, మైనార్టీ సామాజిక వర్గాలు ఉన్న కాలనీల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రతి పేద కుటుంబాన్ని ఎలా ఆదుకోవాలనే సంకల్పంతో ఐదేళ్లు సంక్షేమ పాలన అయితే అందించారో.. అలానే ఎమ్మిగనూరు ప్రజల కోసం కూడా తనూ సంక్షేమం, అభివృద్ధి అనే రెండు కళ్లతో మీ ముందుండి పాలన అందిస్తా.. కాని మీరు జగనన్నకు కానుకగా ఈ నెల 13వ తేదిన రెండు ఓట్లు ఫ్యానుకు బటన్ నొక్కి తనను శాసనసభకు, డిల్లీలోని పార్లమెంటుకు బివై రామయ్య ను ఎంపిగా పంపాలన్నారు. ఎమ్మిగనూరు అంటే బడుగుల



అడ్డా.. అలాంటి చేనేత పురికి సేవలు చేసే బాగ్యం కలిగించాలని చేనేత బిడ్డగా వేడుకుంటున్నా అన్నారు. ఇక్కడ మన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి కుటుంబం తనకు అండదండగా ఉందని. మన తాత మాచాని సోమప్ప ఆశయ సాదనలో ముందుకు పోతూ చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పుతా అన్నారు. రానున్నది జగనన్న పాలనే కావున మీ కుటుంబాలు ఎదిగేందుకు రాచబాటలు వేస్తా అన్నారు. బిఆర్ బసిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మోసాల పాలన మనకొద్దు జగనన్న వస్తేనే అందరు బాగుంటాం.. సమృద్ధిగా వానలు వ స్తాయి ఇప్పటికే మళ్లీ జగనన్న పాలన వస్తుందని వరుణదేవుడు కూడా సాంకేతాలు ఇస్తున్నారని రైతులు సుభిక్షం కోరే నేత మన వైఎస్ కుటుంబందే కావున రైతులు బాగుపడదాం అందుకు రెండు ఓట్లు ఫ్యాన్‌కు వెయ్యాలన్నారు. వీరశైవ లింగయత్ కార్పోరేషన్ చైర్మన్ రుద్రగౌడు మాట్లాడుతూ బుట్టారేణుకమ్మ గెలుపు ఎమ్మిగనూరు ప్రజలకు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టా సాహితీ, మున్సిపల్ చైర్మన్ కెఎస్ రఘు, శాప్‌నెట్ చైర్మన్ మాచాని వెంకటేష్, పౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్‌లు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

### స్థానికులు ఎమ్మెల్యే అయితేనే

# ప్రజలకు మేలు: టీజీ భరత్



మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** స్థానికంగా ఉండే నాయకుడు ఎమ్మెల్యే అయితే ప్రజలకు న్యాయం జరుగుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని జిల్లా కోర్టు సమీపంలో 49, 50, 51, 52వార్డు ప్రజల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ బీటీనాయుడుతపాటు టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీటీ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసే టీజీ కుటుంబాన్ని ఆదరించాలన్నారు. టీజీ భరత్ గెలిస్తే ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ 45ఏళ్లుగా కర్నూలు ప్రజలకు తాము సేవ చేస్తున్నామన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అయితే కొందరు నాయకులు కులం, మతం పేరు చెప్పి ప్రజలను మోసం చేసి గెలిచారన్నారు. ఈసారి ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యే అవకాశం ఇస్తే కర్నూలు ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కంపెనీలు తెచ్చి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తానని చెప్పారు. ఈ ప్రభుత్వంలో కరెంటు బిల్లులు, చెత్త పన్నులు, నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించబోతుందన్నారు. కర్నూలులో తనను గెలిపిసేత ఈ ప్రాంతంలో సమస్యలు తీర్చి అభివృద్ధి చేసేకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలందరూ తరలివచ్చి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ చైర్మన్ బొల్లెద్దుల రామక్రిష్ణ, వార్డు ఇన్‌చార్జిలు విక్రమ్‌సింగ్, మణిశంకర్‌నాయుడు, గణేష్, శ్రీనివాసులు, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## కోడుమూరులో భారీ వర్షం



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో గురువారం వరుణదేవుడు కరుణించాడు. సూర్య భగవానుడి ఎండ వేడిమితో విలవిలలాడుతున్న ప్రజలకు, రైతులకు భారీ వర్షంతో ఊరట లభించింది. వర్షం లేక తాగునీటి సమస్య తీవ్రమైంది. వారం రోజులకు ఒకసారి నీళ్లు రావడంతో తాగునీటి కోసం ప్రజల పడుతున్న అవస్థలకు ఈ వర్షం ఉరట లభించిందని చెప్పవచ్చు. భారీగా ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో తొలకరి కరుణించింది. ఈదురు గాలుల తాకిడికి చెట్లు, విద్యుత్ స్తంభాలు, పలువురి రేకుల షెడ్లు నేలమట్టమయ్యాయి. భారీ వర్షానికి వాగులు, వంకలు, కాలువలు జలమయమయ్యాయి. దాదాపు గంటపాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ భారీ వర్షం దాటికి కోడుమూరు పట్టణంలో సాయంత్రం వైసిపి ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీ సైతం వాయిదా వేసుకోవడం జరిగింది.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు: ఎస్సై

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** కోడుమూరు మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గురువారం ఎస్సై నరసింహులు అన్నారు. కోడుమూరు పట్టణంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అటువంటి ఆరు ఎద్దుల బండ్లను పట్టుకున్నారు. ప్రతిరోజు వేకువజామునుండే బండి వెనక బండి గట్టీ వరుసక్రమంలో అక్రమంగా హంద్రి నుండి ఇసుకను తరలిస్తున్నారు. ఈ బండ్లతో ఇరుకుమయంగా ఉన్నటువంటి చిన్నపాటి వీధులలో ప్రజలు మరియు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ నరసింహులు సిబ్బందితో దాడులు జరిపి ఆరు ఎద్దుల బండ్లను పట్టుకొని సీజ్ చేయడం జరిగింది.

# పదవులకు ఖరీదు శిల్పా రాజకీయం

- రోడ్ల విస్తరణ తెదేపాదే
- మాజీ మంత్రి ఫరూక్
- నంద్యాలలో స్థలాల దాతలు ఆర్యవైశ్యులు
- ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం
- ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాజకీయాలు హుందా తనంగా ఉండాలని, నంద్యాలలో రాజకీయ పదవులకు శిల్పా కుటుంబం ఖరీదు కట్టి నూతన అధ్యాయానికి తెరలేపిందని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాల ప్రజల చిరకాల స్వప్నమైన రోడ్ల విస్తర ణ తెలుగుదేశం హయంలో జరిగిందని గుర్తు చేశారు. నంద్యాలలో సౌజన్య ఫంక్షన్ హాలులో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశానికి ఫరూక్, శబరి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి, తులసిరెడ్డి, గంగిశెట్టి విజయ్, శ్యామ్, ఆనంద్ గురూజీ, నాగమహేష్‌లు హాజరయ్యారు. ఆర్యవైశ్య ప్రముఖులు ఖండేశ్యామ్‌సుందర్‌లాల్, ఆనంద్‌గురూజీ, హరినాథ్, విజయ్‌కుమార్, నాగమహేష్, శ్యాంసుందర్ గుప్తా, జయకృష్ణ, మేడా మురళీ, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజర య్యారు. ఫరూక్ మాట్లాడుతూ ఎస్పీవైరెడ్డి హాయంలో మార్కెట్ ఫీజు లేదన్నారు. శిల్పా కుటుంబం ఖబ్జాదారులని సంచలన ఆరోపణ చేశారు. వెంకటాచలం కాలనీలో ఆర్యవైశ్యుని రూ.కోటి స్థలం ఎవరు అక్రమించారో అందరికి తెలుసన్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే ఇంట్లో కరెంటు ఉంటే,



మాట్లాడుతున్న ఫరూక్

నంద్యాల మొత్తం కరెంటు లేదని నవ్వులు పూయించారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి తె దేపా కట్టుబడి ఉంటుందన్నారు. రాజకీయ పరంగా సముచిత స్థానం ఇస్తామన్నారు. శబరి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు. నంద్యాలలో ఫరూక్ తర్వాత ఏ రాజకీయ నాయకులు ఇవ్వని స్థలాలను ఆర్యవైశ్యులు ఇచ్చారని గుర్తు చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి నిధుల కేటాయించిన పెద్ద మనిషి జగన్ అన్నారు. ఏరాసు మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్



మాట్లాడుతున్న శబరి

పెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. రక్తసంబంధీకులకు న్యాయం చేయని జగన్ ప్రజలకు న్యాయం చేస్తానంటే నమ్మే స్థితిలో ఎవరూ లేరన్నారు. భూమా మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధిపై బహిరంగ చర్చకు పిలిచిన నంద్యాల ఎమ్మెల్యే శిల్పా ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. జగన్ పన్నులు వేయడం, పెంచడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. కౌన్సిలర్ శ్యామ్ మాట్లాడుతూ రూ. కోట్ల విలువైన స్థలాలను ఇచ్చిన ఘనత నంద్యాల ఆర్యవైశ్యులకు దక్కుతుందన్నారు. వైసీపీలో ఆర్యవైశ్యులకు సముచితస్థానం లేదన్నారు. ముఖ్యమంత్రిగా రోశయ్య ఉన్నప్పుడు జగన్ ఎంతో ఇబ్బంది పెట్టారని, చివరకు ఆయన మృతి చెందినా జగన్ వెళ్ళలేదన్నారు. శిల్పా కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారనేదానికి బింగుమళ్ళ శ్యామ్‌సుందర్ గుప్తా అంశం మంచి ఉదాహరణ అన్నారు. గంగిశెట్టి విజయ్‌కుమార్ మాట్లాడుతూ వైశ్యుల పంచాయతీకి ఫరూక్ ఎప్పుడు పోలేదన్నారు. శిల్పా కుటుంబం ఆర్యవైశ్యుల పంచాయతీకి పెద్ద మనుష్యులుగా మారిపోయారన్నారు. యెలిశెట్టి హరినాథ్, భవనాశి నాగ మహేష్, గోళ్ళ జయకృష్ణ, మేడా మురళిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెవిసి హారిక, సులోచన, సత్యనారాయణ, జహీర్, వినయ్, తదితరులు హాజరయ్యారు.